విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 30, అక్టోబర్ 2022

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అలాగే దేశ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తదితర అనేక డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, అధ్యక్షులు కుల్లాయి స్వాములు పేర్కొన్నారు. శనివారం ఉరవకొండలో స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి,విద్య దీవెన పథకాలు నిజమైన అర్హులు కి అందడం లేదన్నారు. ఇప్పటికీ అనేకమందికి ఈ పథకాలు అందాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం పెండింగ్లో ఉన్న పథకాలకు సంబంధించి నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. నాయకులు రాజేష్, చిరంజీవి,లెనిన్, చందు, అజయ్, సుమంత్,సోమశేఖర్ వేణుగోపాల్, బాలు, భరత్, తయుబ్ ఎర్రి స్వామి, పాల్గొన్నారు.

హంద్రీ-నీవా కు నీటిని విడుదల చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: హంద్రీనీవా కాలువకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులు సాగుచేసిన పంటలను కాపాడాలని రాష్ట్ర జల వనరుల శాఖ కార్యదర్శి కి ఉరవకొండ ఎమ్మెల్యే మరియు పిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ్ శనివారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేశవ్ విలేకరులతో మాట్లాడుతూ హంద్రీనీవా కాలువకు సంబంధించి నీటి పంపింగ్ చేయు పంప్ హౌస్ లో నిర్వహణ బాధ్యతలను మెగా కంపెనీ వారు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అయినప్పటికీ నిర్వహణ కోసం కంపెనీ వారికి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బిల్లు చెల్లించక పోవడంతో పంపింగ్ స్టేషన్లో యందు నీటిని పంపింగ్ చేయడం నిలిపివేయడం జరిగిందని ఆయన లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మెగా కంపెనీకి బకాయిలు చెల్లించి హంద్రీనీవా కాలువలో నీటి ప్రవాహం జరిగేలా తక్షణ చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. లేని పక్షంలో సెక్రటరీ కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు సిద్ధమవుతామని ఆయన రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కుటుంబానికి ఆర్థిక భారంపడకూడదని ఉద్దేశంతోనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదని రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి స్పష్టించేశారు. శనివారం నేమకల్లు గ్రామంలో రెండో రోజు గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులతో కలిసి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ పరమేశ్వర, వైకాపు మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, గోవిందవాడ లోకేష్, ఎంపిటిసి చిక్కన్న, శాంతయ్య, వైస్సార్సీపీ నేతలు, కోటిరెడ్డి యోగేశ్వర్ రెడ్డి, ఉద్దేహాల్ వన్నూరు స్వామి, ఉన్నల్లి రామాంజనేయులు, మాజీ ధర్మకర్త వన్నూరు స్వామి, తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సఖిల బేగం, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వీఆర్వో వినయ్ కుమార్ రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.పట్టణ నూతన కమిటీ ఎన్నికైన వారికి జిల్లా కో కన్వీనర్ బేపార్ గౌసియా, డివిజన్ ఇంచార్జ్ ఆబీదా నియామక పత్రాలను అందజేశారు. పట్టణ అధ్యక్షులుగా రాజేష్ ,పట్టణ కార్యదర్శిగా గుత్తి వలి లను ఎన్నిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు అబ్దుల్, జనరల్ సెక్రెటరీ నూర్ భాషా, ట్రెజరర్ కిష్టప్ప, సహాయ కార్యదర్శులు తాహిర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మక్బుల్ భాష సభ్యులు ప్రసాద్ ,జరీనా, గౌసియా, రావుఫ్ డి రామాంజనేయులను ఎన్నిక చేసినట్లు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయి స్వామి, చిరంజీవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా సుమంత్, ప్రధాన కార్యదర్శిగా లెనిన్, ఉపాధ్యక్షులుగా శంకర్ అబుద్, మహబూబ్ బాషా, సోమశేఖర్, సహాయ కార్యదర్శులుగా తయుబ్, కరుణ, వేణుగోపాల్ దుర్గాప్రసాద్ వీరితోపాటు 15 మంది కార్యవర్గ సభ్యులు 23 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ విద్యార్థుల సమస్యలపై పోరాడాలు జిల్లా నాయకులు తెలిపారు

వైఎస్సార్ బీమా పంపిణీ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని కరకముక్కల గ్రామ సచివాలయం పరిధిలో కురుబ నాగరాజు అనే వ్యక్తి అనారోగ్యం మరణించడంతో వైఎస్సార్ భీమా పథకం తక్షణ సహాయం కింద మంజూరైన 10, వేలు రూపాయిలు చెక్కును శనివారం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. గ్రామ సర్పంచ్ రామాంజిన రెడ్డి, ఎంపిటిసి మల్లికార్జున, రాముడెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

పల్లకి సేవలో నరసింహుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరవకొండ మండలం పెన్నహోబిలంలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్కు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకీలో మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ ఈఓ విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయులు ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం శివరంపేట గ్రామనివాసి ఆంజనేయులు గత దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి ఎంతో కష్టపడి క్రమక్రమంగా ఎన్నో పదవులను చేజిక్కించుకొని ఎంతో అత్యున్నతమైన డెలిగేట్స్లో ఒకరుగా ఓటు హక్కు కాంగ్రెస్ పార్టీలో ఆయనకు అవకాశం రావడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న, ఎరుకల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దేవాంజనేయులు, సైలాద్రియాదవ్ మాజీ బీసీ కార్పొరేషన్ ఉమ్మడి రాష్ట్ర డైరెక్టర్ అడవిరాజు, సిద్ధప్ప, జగన్నాథ్లు ఆయనను సన్మానించారు.

మున్సిపల్ స్థలాలను కాపాడండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: నగర పరిధిలో కోట్ల రూపాయలు విలువ చేసే మున్సిపల్ స్థలాలకు రక్షణ కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా అనంత కార్పొరేషన్ తయారైందని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు ఘాటుగా విమర్శించారు.ఈ మేరకు శనివారం కార్పోరేషన్ కార్యాలయంలో ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీగా ధర్నా నిర్వహించారు. ఈ నేపధ్యంలో కార్పొరేషన్ కమిషనర్ ను సీపీఐ నాయకులు ఘెరావ్ చేయడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పరిస్థితి సర్దుమనిగింది. అనంతరం శ్రీరాములు మీడియాతో మాట్లాడారు.నగర బొడ్డున 7 ఏకరాల సెంట్రల్ పార్క్ లో ఒకటిన్నర ఏకరా కబ్జాకు గురైందని 35 సెంట్ల స్థలాన్ని వైసీపీ నాయకులు అన్యాక్రాంతం చేశారని మండి పడ్డారు. ఖాజానగర్, శ్రీనివాస నగర్, శ్రీనగర్ కాలనీలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ స్థలాలు యధేచ్ఛగా ఆక్ర మణకు గురౌతున్నాయని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపిర,నాయకులు నారాయణ స్వామి, రామయ్య, సుందర్ రాజు, వరలక్ష్మీ,జానకి, కుర్మిద, సంతోష్ కుమార్,రమణ, కృష్ణుడు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-రాయదుర్గం: చేనేత కార్మికులను పాలక ప్రభుత్వాలు ఆదుకోవడంలో విఫలం అయ్యారని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ఎం. నాగార్జున వాపోయారు. పట్టణంలోని వివిధ చేనేత కార్మికులను సందర్శించి వారి కష్టాల సుఖాలను తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు. దేశవ్యాప్తంగా ముపాయి లక్షల మగ్గాలు పనిచేస్తున్నాయని, దీనిపై ఆధారపడిన ఉప వృత్తుల వారు నలభై లక్షల చేనేత రంగ కార్మికులు ఉన్నారని, ప్రభుత్వ లెక్కలు ఉన్నాయని అన్నారు. వారి జీవనోపాధికి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా రెండు లక్షల మగ్గాలు, ఉప వృత్తుల మీద నాలుగు లక్షల మంది జీవనం సాగిస్తున్నారు. . ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డి మూడేళ్ల కింద చేనేత కార్మికులకు అండగా ఉంటామని, మేము అధికారంలో వస్తే సంవత్సరానికి బడ్జెట్ లో వంద కోట్లు కేటాయిస్తానని, నేతన్నలకు పక్కా ఇళ్లు ఉచితంగా నిర్మించి ఇస్తానని అని అన్నారు. నూట యాభై యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తానని అని అన్నారు. ఒక్కరోజు నిరాహార దీక్ష కూడా జరిపి నేడు అధికారంలో వచ్చిన తర్వాత వైయస్సార్ నేతన్న నేస్తం కింద ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి ఇరవై నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పారు. కార్మికులు కూడా ఎంతో సంతోషించారు కానీ పథకం అమలులో సొంత ఇంట్లో మాత్రం మగ్గం ఉన్న వారికి మాత్రమే ఈ పథకం అమలు చేస్తున్నారని అని వాపోయారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నరసింహులు, కొట్టేషు, తిప్పేస్వామి, అంజి, రామాంజి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్.ఎఫ్ నిధులు ఖర్చు చేయండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: నాడు-నేడు పనులకోసం విడుదల చేసిన ఆర్.ఎఫ్ నిధులను మరో రెండు వారాల్లోగా వందశాతం ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంకా రూ.20 కోట్ల వరకూ ఆర్.ఎఫ్ నిధులు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో నాడు-నేడు పనులపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిధుల వినియోగంలో ఒక ప్రాజెక్టు పూర్తయ్యేంత వరకూ మరో ప్రాజెక్టు జోలికి వెళ్లకూడదు అనే ధోరణి అధికారుల్లో కనిపిస్తోందన్నారు. సమాంతరంగా అన్ని ప్రాజెక్టులు ఏకకాలంలో చేపట్టాలని స్పష్టం చేశారు. 140 ప్రాజెక్టులకు సంబంధించి ఆర్.ఎఫ్ నిధుల విషయమై అంచనాలు పంపలేదని, సోమవారం సాయంత్రం నాటికి అంచనా వివరాలు అప్ లోడ్ చేయాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ భాగ్య రాజ్, డీఈవో శామ్యూల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ ఎహసాన్ బాషా, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, ఎంఈవోలు, మండల స్థాయి ఇంజనీర్లు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలంలోని అక్కంపల్లి గ్రామపొలాల్లో నీట మునిగి నష్టపోయిన చీనీ, టమోటా పంటలను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు, నారాయణస్వామి సి. మల్లికార్జునతో కలిసి శనివారం పరిశీలించారు. జాఫర్ మాట్లాడుతూ పంటలు సాగు చేయడానికి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు అకాల వర్షాలు, తుఫానుల వల్ల దెబ్బతినడంతో మానసిక ఆందోళనలో ఉన్నారన్నారు. వేరుశెనగ, కంది, టమోటా, అరటి, దానిమ్మ తదితర పంటలు వర్షాలకు తడిసి బాగా దెబ్బతిన్నాయని దిగుబడులు వచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంట నష్టాన్ని అంచనా వేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాది కూడా అనావృష్టి వల్ల మండలంలో కరువు చాయలు అలముకొని అనేక ఇబ్బందులు పడ్డారని, ఎకరాకు రూ.20వేలు పరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, రాజేష్ గౌడ్, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, రాప్తాడు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పి. రామకృష్ణ, సహాయ కార్యదర్శులు సాకే నాగరాజు, జి. శ్రీకాంత్, అనంతపురం, మండల కార్యదర్శి ఎం. రమేష్, సహాయ కార్యదర్శి జి. నరేష్, ఏఐవైఎఫ్ నాయకులు ధనుంజయ, స్థానిక రైతు సంఘం నాయకులు, వెంకటనారాయణ, ఎర్రిపోతన్న, అక్కులన్న అప్పిరెడ్డి నరసింహులు, రెడ్డప్ప, వెంకటేష్ నాయక్, మస్తాన్ , సయ్యద్ బాషా, విజయ్, రామాంజనేయులు, రవి, గోపాల్. వేణు, శంకర్, కుల్లాయప్ప, రైతులు పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: ఈనెల లో కురిసిన భారీ వర్షాల వలన జిల్లావ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో పంటలు పరిశీలన కార్యక్రమం ఈనెల 27 నుంచి 30 వరకు జరుగుతున్నది. ఇందులో భాగంగా శనివారం ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామంలో దెబ్బతిన్న వేరుశెనగ,పంటలను .సిపిఐ జిల్లా బృందం పరిశీలించడానికి జిల్లా సిపిఐ కార్యదర్శి సి .జాఫర్ ఆధ్వర్యంలో బృందం సహాయ కార్యదర్శులు. పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి. పి రామకృష్ణ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి లు సి నాగరాజు శ్రీకాంత్ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శివ రూరల్ మండల కార్యదర్శి , రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ... జిల్లాలో భారీ వర్షాల వలన కేవలం 980 ఎకరాలలో మాత్రమే పంట నష్టం జరిగినదని పంట విలువ 16 కోట్ల 80 లక్షలు గా ప్రభుత్వ లెక్క తేల్చింది అన్నారు. వాస్తవంగా ఇంతకుముందు పంట నష్టం జరగగా రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని కుదించడానికి ప్రభుత్వం తప్పుడు నివేదిక రూపొందించింది అని విమర్శించారు. ఆత్మకూరు మండలంలో అగ్రికల్చర్ 18000, హెక్టార్లు, ఆర్టికల్చర్ 15వేల హెక్టార్లు, మొత్తం 31,000 హెక్టార్లు పంట వేయగా కేవలం 2 వేలు, మాత్రమే పంట నష్టపోయినట్టు ఆత్మకూరు మండల అధికారులు లెక్క తేల్చడం దారుణం అన్నారు. పంపనూరు తాండ రైతు వెంకటా నాయక్ నాలుగు ఎకరాలు వేరుశనగ వేసి ఉంటే అతనికి వేరుశనగ పంట చాలా దెబ్బతినిందని కాయలు లేవు శనగ పొట్టు పశువులకి తినడానికి కూడా వీలు లేకుండా పోయిందని ఈ వర్షాలు,వచ్చి పూర్తిగా పంట నష్ట పోవడం జరిగిందన్నారు. పైరు పూర్తిగా వర్షం వల్ల కుళ్ళిపోయి ఆ రైతు పంట పై లక్షలాది రూపాయలు అప్పు చేసి పంట సాగు చేస్తే ప్రకృతి వైపరీత్రాల వల్ల రైతు ఆర్థికంగా కృంగిపోతున్నారు అని పేర్కొన్నారు. ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు. ముత్యాలప్ప రెడ్డప్ప ఎర్ర పోతున్న,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉప అధ్యక్షులు రామాంజనేయులు మల్లికార్జున, వెంకటేష్ అప్పిరెడ్డి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవికి నివాళి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం పెద్ద కొట్టాలపల్లి సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు వదిన లక్ష్మీదేవి శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉరవకొండ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి వారి గ్రామానికి చేరుకుని ఆమె భౌతికా యనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు, మోదుపల్లి బాబు, ఉప సర్పం చ్ తోకేష్, కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

ఇంటింటికి కుళాయి ఇవ్వడమే లక్ష్యం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా సంయుక్తంగా చేపట్టిన జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి కులాయి ద్వారా నీటిని అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఈఓఆర్డి సత్యబాబు తెలిపారు. శనివారం పంపనూరు గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. గ్రామ సచివాలయ సిబ్బంది క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలన్నారు. అదేవిధంగా రైజెస్ ఎన్జీఓ ప్రతినిధులు శ్రీనివాసులు, ఓబులపతి కలిసి వీడబ్ల్యూఎస్సీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరగా కార్యదర్శులు, సర్పంచులతో మాట్లాడి త్వరగా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష ఉన్నారు.

పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

లివిశాలాంధ్ర-రాయదుర్గం: పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి కోరారు. ఇటువల ప్రతి వార్డ్లో అందజేసిన మూడు రకాల డస్ట్ బిన్ వేరు వేరుగా తడి చెత్త, పొడి చెత్త. ప్రమాదకర చెత్త ను విభూజించి పరిశుద్ధ కార్మికలకు అందించాలన్నారు. ఆలా సేకరించిన చెత్త ను ఈ రోజు తాడిపత్రి లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కు పంపించడం జరిగిందన్నారు . సానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర హెల్త్ అసిస్టెంట్ జగదీష్ శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

స్థిర చరాస్తుల పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపంలో శనివారము సబ్ రిజిస్టర్ బసవరాజు ఆధ్వర్యంలో స్థిర చరాస్తులు పరిరక్షణ, చట్టభద్రతలపై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ యొక్క స్థిర, చరాస్తులను ప్రభుత్వ పరిరక్షణలో ఉండవలనన్న ప్రభుత్వమునకు తగు రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలన్నారు. అట్టి స్థిర చరస్తులకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించదన్నారు. స్థిర చరాస్తులు పై వివాదాలు ఏర్పడినప్పుడు చట్టసభలకు వెళ్లిన వాటికి చట్టసభలో వాదించ డానికి విలువ ఉండదన్నారు.

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతులకు లబ్ధి చేకూర్చుదామని జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ పిలుపునిచ్చారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లాస్థాయి పొలంబడి శిక్షణ కార్యక్రమాన్ని రైతు శిక్షణ సంస్థ, అంగ్రూ శాస్త్రవేత్తలు, సర్టిఫికేషన్ అధికారుల ఆధ్వర్యంలో ఏపీ సమీకృత సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకం కింద జనచైతన్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో శనివారం నిర్వహించగా జిల్లాలోని ఏడీఏలు, ఏఓలు, హెచ్ఓలు హాజరయ్యారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా జిల్లాలో వేరుశనగ క్లస్టరును ఎంపిక చేశామన్నారు. ఈ క్లస్టర్లు వేరుశెనగ సాగు చేస్తున్న రైతులు పాటించాల్సిన సాగు పద్ధతులను, సేంద్రియ విధానాల గురించి వ్యవసాయ అధికారుల ద్వారా తెలియజేశారు. రెడ్డిపల్లి కెవికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మల్లీశ్వరి డీఆర్సీ ఏడీఏలు పద్మలత, శైలజ కుమారి, రైతు శిక్షణ కేంద్రం డిడిఏ మద్దిలేటి పాల్గొన్నారు.

మిరప పంట తొలగింపు

విశాలాంధ్ర-విడపనకల్లు: గత పది రోజుల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు వేసిన మిర్చి పంట ఎక్కువ తేమ అధికంగా కావడం వల్ల రైతులు వేసిన మిరప పంట హావళిగి గ్రామంలో శనివారం రైతు మిరప పంట తొలగించారు. ఈసందర్భంగా రైతు పి భీమప్ప తన మాట్లాడుతూ ఎకరాల పొలంలో మిరప పంట సాగు చేసి రెండున్నర నెలల పైరును తొలగించడం జరుగుతుంది, భారీ వర్షాల వల్ల మిరప పంట పూర్తిగా నష్టపోయినదని ఆ రైతు ఆవేదన చెందాడు. ఎకరాకు 50 వేల వరకు ఖర్చుపెట్టి ఇప్పటికే లక్ష యాభై పైగా ఖర్చుపెట్టిన పంట పూర్తిగా దెబ్బతినిపోవడంతో ట్రాక్టర్ తో దున్నడం జరిగింది అని తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- తాడపత్రి: మండలంలోని యలమకూరు గ్రామ రైతులకు సన్ ఫ్లవర్ నకిలీ విత్తనాలు విక్రయించిన మధు సాయి ట్రేడర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి. రంగయ్య డిమాండ్ చేశారు. శనివారము పట్టణంలోని కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ లో ఉన్న మధు సాయి ట్రేడర్స్ వద్ద సిపిఐ, రైతులు కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధు సాయి ట్రేడర్స్ యాజమాన్యం రైతులకు పిఎసి 334 అనే రకాల సన్ ఫ్లవర్ నకిలీ విత్తనాలు విక్రయించి మోసం చేశారు. దాదాపు 250 ఎకరాల భూమిలో సాగు చేశారు. ఈ విషయంపై మధు సాయి ట్రేడర్స్ యజమాని నాగేష్ రెడ్డిని దాదాపు రెండు రోజుల నుండి అడుగుతున్నప్పటికీ ఆయన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కావున నాగేష్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రైతులతో కలిసి పలు రూపాలలో ఆందోళన చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి రైతులు మల్లె పుల్లారెడ్డి,మల్లె కేశవరెడ్డి, రంగనాథరెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, మల్లె నాగేశ్వరెడ్డి సత్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-బొమ్మనహల్: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం శ్రీధర్ ఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వివేకానంద ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కందెపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం జరిగింది. ఇందులో డాక్టర్ వివేకనంద మాట్లాడుతూ గ్రామంలో 56 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అలాగే అసాంక్రమిత వ్యాధులు ,బిపి,సుగర్, గర్భవతులు, బాలింతలు. వృద్ధులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సూపర్వైజర్ ఉమాదేవి, హెల్త్డైరెక్టర్ విజయ భారతి, తిరుమల, ఏఎన్ఎం గీత, ఆశలు పాల్గొన్నారు.

రక్త దానం పునర్జన్మతో సమానం

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీసుల రక్తదానం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహణ అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో శనివారం పోలీసులు రక్తదానం చేశారు. పోలీసు ఆసుపత్రి ఎదురుగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాలు మేరకు నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని సెబ్ అదనపు ఎస్పీ జె.రాంమోహనరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే పునర్జన్మ కల్పించడమేనని అభిప్రాయపడ్డారు. అనంతపురం రూరల్ ఎస్సై నభీరసూల్ , ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డిలతో పాటు 70 మంది రక్తం దానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు హైజినిక్ కిట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, హనుమంతు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ శంకర్ గౌడ్ , స్థానిక పోలీసు ఆసుపత్రి వైద్యులు వెంకటేశ్వర ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లు ప్రదీప్ సింగ్ , రమేష్ నాయక్ , పురుషోత్తం, ప్రవీణ్ కుమార్ , బాలాజీనాయక్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: మండల కేంద్రమైన పోలీస్స్టేషన్ ఆవరణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్సై రామక్రిష్ణారెడ్డి మరియు సిబ్బందితో ఇండియన్ రెడ్క్రాస్ అంబేద్కర రక్తదాన సంస్థ ద్వారా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొని రక్తదాతలకు ప్రోత్సాహం కల్పించి యువతలు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని సలహాలు, సూచనలు చేశారు. 102మంది రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచ్ శ్రీనివాస్రెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, తొండే వెంకటేశులు, గొల్ల సురేష్, కాంతారావు, నాగా, ఆటోడ్రైవర్లు, వైద్యసిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 30, అక్టోబర్ 2022

మున్సిపాలిటీలో ప్రజలకు పన్నుల పేరుతో బెదిరింపులు సరి కాదు

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: కదిరి మున్సిపాలిటీ లో ప్రజలు పన్నులు కట్టలేదని మున్సిపల్ కమిషనర్, చేర్మెన్ గారు కోర్టు ద్వారా నోటీసులు పంపడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అసలు రాష్ట్రంలో ఎక్కడ లేనటువంటి పద్ధతిలో కోర్టు ద్వారా నోటీసులు ఇవ్వడం ఏంటని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.వేమయ్య యాదవ్ ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి దుర్మార్గమైన పద్ధతులు తీసుకురావడం సరైనది కాదని ఆయన తెలిపారు. ప్రజలు పన్నులు కట్టలేదని అధికారం ఉంది కదా అని ప్రజలను భయభ్రాంతులను చేస్తూ బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని వక్స్ బోర్డ్ భూములను రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ స్పీకర్ సమీప బంధువులకు కట్టబెట్టాలనే ఆలోచన దుర్మార్గమైనటువంటి చర్య అని అన్నారు వర్ఫ్ బోర్డ్ ఆస్తులను 30 సంవత్సరాలు లీజుకి ఇచ్చేటువంటి పద్ధతిని ఈ ప్రభుత్వం అనుసరించడానికి ముందుకు వెళుతుందని ఈ పద్ధతి సరైంది కాదని ఈ సందర్భంగా యం.వేమయ్య తెలిపారు.

30న వామపక్ష ప్రజా సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థుల పరిచయ వేదిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి 30 వ తేదీన ఆదివారం వనిసిక ఫంక్షన హాలులో పరిచయ వేదిక జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. పెనుకొండ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు కరపత్రాలు విడుదల చేస్తూ ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలలో బాగా స్వామ్యం అయి దానికి కట్టుబడి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని వదులుకున్న మన డాక్టర్ పోతుల నాగరాజుకి ప్రస్తుత శాసనమండలిలో ప్రజల గొంతు కాగా నిలుస్తూ అనేక సమస్యలను చట్టసభల్లో వినిపిస్తూ నిస్వార్ధ ప్రజా సేవలకు ప్రజా సేవకులుగా అందరి ప్రశంసలు పొందుతున్న వామపక్ష, ప్రజా సంఘాలు రాయలసీమ అభివృద్ధి ఉద్యమ నేతల ,మహిళ సంఘాలు రాయలసీమ యోగి వేమన వారి మద్దతుతో మన ముందుకు వస్తున్న పోతుల నాగరాజు అభ్యర్థిని శాసనిమండలలో ప్రజల వాణి వినిపించడానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని కూడా ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం శాసనమండలిలో అనేక సమస్యలపై ప్రస్థానం చేసిన కత్తి నరసింహారెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, ఏఐటియుసి డివిజన్ నాయకులు శ్రీరాములు ,యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సుధాకర్, యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ ,సిఐటియు మండల కార్యదర్శి బాబావలి , కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప , ఏఐటియుసి నాయకులు జాఫర్, పాల్గొన్నారు.

సర్పంచుల సంఘం అధ్యక్షుడి ఎన్నిక

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: నల్లచెరువు మండల సర్పంచుల సంఘం నూతన మండల అధ్యక్షుడుగా జోగన్న పేట సర్పంచ్ దాసరి శ్రీనాథ్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తన ఎంపికకు సహకరించిన కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి కి ఎంపీపీ రమణారెడ్డి కి తోటి సర్పంచులకు ధన్యవాదాలు తెలిపారు.

దొరిగిల్లు మీదుగా పులివెందులకు మెరుగైన రవాణా సౌకర్యం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రం నుండి దొరిగల్లు మీదుగా పులివెందులకు పోవుటకు రవాణా సౌకర్యం మెరుగుగా ఉందని వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా వచ్చి యోగివేమన జలాశయం లో నీరు అధికంగా చేరినప్పుడు యోగివేమన జలాశయం గేట్లు మూడు నుండి నాలుగు గేట్లు వెత్తి నీటిని బయటకు వదిలినప్పుడు కొద్దిసేపు మాత్రం రవాణాకు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. మొన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతిన్నది. దొరిగిల్లు చుట్టుపక్కల గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, అధికారులు స్పందించి రోడ్డును వెంటనే బాగు చేశారు. ముదిగుబ్బ మండల కేంద్రం నుండి దొరిగిల్లు మీదుగా పులివెందుల పోవుటకు ప్రజల కు ఎటువంటి ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యం అనువుగా ఉన్నదని స్థానిక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బాలికపై తేనెటీగలు దాడి

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని వివిఎస్. హళ్లి క్రాస్ సమీపంలో తనుజా అనే బాలికపై తేనెటీగల దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి స్థానిక మురళీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. అగలి మండలంలోని హళ్లికెర్రె గ్రామానికి చెందిన తనూజ ఉదయం కళాశాలకు వస్తున్న సమయంలో తేనెటీగలు ఒక్కసారిగా దాడిచేసి గాయపరిచాయి. వెంటనే గమనించిన స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం108లో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఈ నెల 31న జరిగే ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేంద్ర, బయన్న పిలుపునిచ్చారు. శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ 1920అక్టోబర్ 31స్థాపించి నేటికీ103 సవంత్సరాలు అయిందన్నారు. కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘ పోరాటాలు చేశారన్నారు. భవిష్యత్ లో సమరశీల పోరాటాలను నడిపించే ఏకైక సంఘం ఏ ఐటియుసి ఒక్కటేనన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: క్రీడలు విద్యార్థినీలకు శారీరిక దృఢత్వాన్ని పెంచుతాయని పాఠశాల హెచ్ఎం శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ ధర్మవరంలో ప్రభుత్వ క్రీడా మైదానంలో ఈనెల 28 వ తేదీ జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడా ఎంపిక పోటీలలో పట్టణానికి చెందిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు వివిధ క్రీడా పోటీల్లో ఎంపిక కావడం జరిగింది. అండర్-14 త్రో బాల్ లో స్వాతి, సుధారాణి, సహన, అండర్- 17 లో నందిని, రాణి, అండర్ 17 వాలీబాల్ లో యమునా, పూజిత బాయి, అండర్ 14- యోగాలో జైబా, వర్ష ,పూర్ణిమ, అండర్- 17 యోగాలో యమున, , విజయలక్ష్మి, తన్మయి, ప్రసన్న కుమారిలు జిల్లా సాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.

మట్టి గుంతను పూడ్చండి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ఉన్న పెద్ద గుంతను త్వరితగతిన పూర్చివేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇప్పటికే గత కొన్ని రోజులుగా వర్షం రావడంతో ఆ గుంతలో పూర్తిగా నీరు నిల్వ ఉందని, విద్యార్థులు గాని ఇతరత్రా పశువులు గాని ప్రమాదవశాత్తు గుంతలో పడే ప్రమాదం ఉందని విద్యార్థులు తెలుపుతున్నారు. వెనివెంటనే కళాశాల వారు ఆ గుంతను పూడ్చి ప్రమాద నివారణకు కృషి చేయాలని కోరుతున్నారు.

కంటి పట్ల నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: కంటి పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని, అలా ఉంటే కంటికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని రిటైర్డ్ కంటి అధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ కంటిపై తగిన జాగ్రత్తలను తీసుకున్నప్పుడే కన్ను పదిలంగా ఉంటుందని తెలిపారు. తదనంతరం కంటిలో వచ్చే పలు సమస్యలకు, నివారణ మార్గాలను కూడా తేలియా చేశారు. దృశ్య మాధ్యమాలను దుర్వినియోగం చేయకూడదని, అనగా టీవీల యందు, సెల్ఫోన్లో యందు ఎక్కువ సమయం కేటాయించితే కంటి సమస్యలతో పాటు దృష్టిలోపము ఏర్పడే అవకాశం ఉందన్నారు.

కంటి వైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉచితంగా కంటి వైద్య చికిత్సలను నిర్వహించడం జరుగుతోందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్డెంట్ పద్మలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ కంటి వైద్య చికిత్సల కొరకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ ,సెల్ నెంబరు, చిరునామా తదితర వాటి సమాచారమును అందజేయాలన్నారు. కంటి వైద్య చికిత్సలు తర్వాత దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు కూడా కంటి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు అన్ని జబ్బులకు వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల పరిధిలోని మాగే చెరువు పంచాయితీ పరిధి గ్రామమైన చెన్నపురం, రంగేపల్లి గ్రామలలో శనివారం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఎమ్మెల్యే శంకర్ నారాయణ గడపగడపకు వెళ్లి ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని సమస్యలు పరిష్కరిచాలంటూ అధికారులను ఆదేశించాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలను లబ్దిదారులందరికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం,, కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ వేణు, ఎంపీటీసీ నాగప్ప, అధికారులు, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పేరు మార్పుతోనే జగన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం ఆరంభం

విశాలాంధ్ర-.కొత్తచెరువు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పును నిరసిస్తూ శుక్రవారం కొత్తచెరువు మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును అలాగే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతవరకు టీడీపీ న్యాయ పోరాటం చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో కొత్తగా ఏర్పాటు చేసే మద్యం షాపులు, బార్లకు రెస్టారెంట్లకు ,వైఎస్ జగన్ ,భారతీ పేర్లను పెట్టుకోవాలని సూచించారు. భవిష్యత్ లో పుట్టబోయే బిడ్డలకు కూడా వై ఎస్ జగన్ పేరు పెట్టుకోవాలని ప్రభుత్వం నుంచి ప్రజలకు జీవో ఇస్తాదేమోనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ వైసీపీ మూడేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. కొత్త చెరువులో ప్రధాన రోడ్లపై ఏర్పడిన గుంతలకు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ట్రాక్టర్ తో తీసుకొచ్చిన మట్టిని ఆ రోడ్లపై పారతో వేసి పూడ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ ఎస్ వెంకటరమణప్ప, మాణిక్యం బాబా శివప్రసాద్, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, ఎస్ రమేష్ బాబు, గాజుల చంద్రమోహన్, బోయరాజు, డిపో భాస్కర్, ఎస్ వంశీ కిషోర్, వైవి మురళి, ఆలకుంట శ్రీనివాసులు, శంకర్, బైరాపురం సర్పంచ్ రవికుమార్, లక్ష్మీనారాయణ, రామచంద్ర, రాధా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించినప్పుడే పట్టణం ఆరోగ్యంగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 40 వార్డులు ఉన్నాయని, అన్ని వార్డులలోనూ చెత్తను తీసుకొని వెళ్లే ఆటోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, చెత్త ఆటోలోనే ఇంటికి సంబంధించిన చెత్తను అందులో వేయాలని, ఎక్కడపడితే అక్కడ అనగా కాలవల్లో ,రోడ్లలో వేస్తే కఠిన చర్యలతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పట్టణంలోని హెూటల్స్, డాబా రెస్టారెంట్లు, కళ్యాణ మండపాలు కూడా పరిశుభ్రతను పాటిస్తూ, ట్రాక్టర్ లోనే చెత్తను వేయాలని వారు తెలిపారు. చెత్త ఆటోలకు నిర్ణయించిన రుసుమును తప్పనిసరిగా చెల్లించి ,పట్టణ ఆరోగ్యమునకు సహకరించాలని తెలిపారు. తదుపరి నిషేధించిన ప్లాస్టిక్ కవర్లను ఈ మాసాంతం లోపు పూర్తి చేసుకోవాలని నవంబర్ 1వ తేదీ నుంచి కఠిన చర్యలు తీసుకోబడునని, ఎటువంటి పరిస్థితుల్లో తాము తెలిపిన ప్లాస్టిక్ ని లేదా పేపరు ,బట్టలతో తయారుచేసిన బ్యాగులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వార్డుల్లో పట్టణ పరిశుభ్రతలో ఏవైనా సమస్యలు ఉన్నయెడల, శానిటరీ ఇన్స్పెక్టర్లకు గాని సచివాలయ సానిటరీ కార్యదర్శులు గాని సమాచారము అందిస్తే ,సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

వార్డుల్లో ఏదేని సమస్యలు పరిష్కారం కావాలన్నా కూడా సచివాలయాల్లోనే ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉందని వారు తెలిపారు.

ప్రజాశాంతికి భంగం కలిగే విధంగా వాక్యాలను చేయరాదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సమాజంలో ప్రజాశాంతికి బంగము కలిగే విధంగా వాక్యాలను చేయరాదని డిఎస్పి రమాకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం డి.ఎస్.పి కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఇటీవల చెవులూరి రామకృష్ణారెడ్డి హత్య కేసులోని ముద్దాయిలను అరెస్టు చేసి, చట్ట ప్రకారం కోర్టులో హాజరు పరచడం జరిగిందని, ఆ విషయం అదే రోజు మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేయడం జరిగిందన్నారు. అయితే శనివారం నాడు కొంతమంది మీడియా ముఖంగా బహిరంగంగా పై కేసులో ఇంకా ముద్దాయిలు ఉన్నారని, వారిని దర్యాప్తు అధికారి అరెస్టు చేయలేదని, కొంతమంది పేర్లను బహిరంగంగా ఉచ్చరించడమే కాక 31వ తేదీన సోమవారం హిందూపూర్ బందుకు పిలుపు ఇచ్చారని మాకు సమాచారం అందిందన్నారు. ఎవరైనా వారి వద్ద సదరు హత్య కేసు కు సంబంధించి ముద్దాయిల ప్రమేయం గురించి ఇంకా సదరు హత్యకు సంబంధించి ఎటువంటి సమాచారం గానీ ఆధారాలు గాని ఉన్న దర్యాప్తు అధికారికి అందజేయాలని వారు తెలిపారు. చట్ట ప్రకారం వ్యవహరించి సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. దర్యాప్తును తప్పుదారు పట్టించే విధంగా వాక్యాలు చేయరాదని బహిరంగంగా రెండు వర్గాలను రెచ్చగొట్టే విధంగా గ్రూపుల మధ్య గొడవలు జరిగే విధంగా చేయరాదని హెచ్చరించారు. సదరు వాక్యాల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. 31వ తేదీ హిందూపురం బందుకు ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా బంద్ పాటించి తే తద్వారా శాంతిభద్రతలు విగాథం కలిగితే వారిపై చట్టరీ చర్యలు తీసుకోబడునని తెలిపారు.

రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలంటూ ధర్నా

విశాలాంధ్ర-హిందూపురం: మడకశిర హిందూపురం ప్రధాన రహదారి రోడ్డు మరమ్మత్తులకు నోచుకోకుండా, గుంతలు మయంగా తయారవడంతో మోత్కుపల్లి గ్రామం వద్దగుంతల మయంగా ఉన్న రోడ్డును శాశ్వతమైనరోడ్డు పనులుచేయాలని, హిందూపురం 21 వార్డు మోత్కుపల్లి ప్రజలు ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూవైసిపి పార్టీ వచ్చినప్పుడు నుండి రోడ్లు వేయలేదని, వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, మోతుకాపల్లి గ్రామంలో గత కొంత కాలంగా మరమ్మతులు చేయకుండా, మట్టితో గుంతలు పుడ్చడం వలన అందులో ఉండే దుమ్ము, ధూళి గాలిలో కలుషితం అవ్వడంవలన మోతుకపల్లి గ్రామ ప్రజలు ఆ గాలిని పీల్చడంతో వృద్దులు పిల్లలు తీవ్ర అనారోగ్యం పాలవడం జరుగుతున్నదని, పలుసార్లు ఉన్నతధికారాలు దృష్టికి తీసుకోపోయినా కూడా, సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అక్కడ ఒకటవ పట్టణ సి.ఐ. స్పందించి, ఆర్ అండ్ బీ అధికారులతో గ్రామస్తులను మాట్లాడించి, సమస్యను వేంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా, గ్రామస్థులు బంద్ను విరమించారు. త్వరలో రోడ్డు పనులు చేయాలని, లేకుంటే ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని అన్నారు. మోతుకపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

31న మహాధర్నాకు తరలిరండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లాలో అధిక వర్షాలకు నష్టపోయిన అన్నదాతను పంట నష్ట పరిహారం , పంటల బీమా అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేసింది. శనివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం లో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ , సహాయ కార్యదర్శి నారాయణస్వామి మల్లికార్జున , జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప , గోపాల్ కేశవరెడ్డి , మహదేవ్ రాజేష్ తదితరులతో కలిసి పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఈనెల 27 నుండి అన్ని మండలాల్లో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నామని ఎక్కడ చూసినా వేరుశనగ , టమోటా , అరటి, చీని,ప్ బత్తాయి, దానిమ్మ పంటలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన చెందారు . రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతులను దగా చేశారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల కంట కన్నీరు చూస్తుందని మండిపడ్డారు . పంట నష్టాన్ని అంచనా వేయడానికి వాలంటీర్ల సహాయంతో లెక్కలు తీస్తున్నారని ఈ విధానం సరికాదు అన్నారు . ఎకరాకు 25000 చొప్పున ఖరీఫ్ పంట నష్టానికి పరిహారం ఇవ్వాలని వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి మల్లికార్జున లో డిమాండ్ చేశారు జిల్లాలో 16 కోట్ల 79 లక్షల మాత్రమే పంట నష్టమైందని లెక్కలు తేల్చారని అయితే సుమారు లక్ష కోట్ల వరకు రైతులను నష్టపోయారని కూడా అందించకుండా ప్రభుత్వం కాలయాపన చేసింది అని మండిపడ్డారు ఈనెల 31న మహా ధర్నా అనంతపురం కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్నామని రైతులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ హాజరవుతున్నారని రైతులంతా విరివిగా పాల్గొనాలని కోరారు.

రికార్డులపై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఉప విద్యాశాఖ అధికారి పరిధిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపా విద్యాశాఖ అధికారి పరిధిలో ఉన్న 150 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపా విద్యార్థి శాఖ అధికారి రంగస్వామి పాల్గొని ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో రికార్డుల నిర్వహణ పరిపాలన వ్యవహారాలు మరియు లెసన్ ప్లాన్ ప్రోగ్రెస్ పదవ తరగతి ఫలితాలు మధ్యాహ్న భోజనం రికార్డులు తయారు చేయడం రాబోయే రోజులలో 10వ తరగతి పరీక్షల ఫలితాల పెంచటం గురించి చర్చించారు. సినీయర్ ప్రధానోపాధ్యాయులు ఫణి కుమార్, నౌషద్ వలి, చంద్రశేఖర్, నాగార్జున, రంగప్ప, జ్యోతిర్లత, కవిత, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - అగళి: స్థానిక తహసీల్దార్, మండల పరిషత్ కాలంలో నేడు (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, పట్టుభ ద్రులు సద్వినియగం చేసుకోవాలని అయన కోరారు.

రహదారులకు మరమ్మతులు చేయించండి



విశాలాంధ్ర -సికేపల్లి: సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ బసంత్ కుమార్ ని శనివారం చెన్నేకొత్తపల్లి మండలం ఎంపీపీ శ్రీశైలం ప్రవీణరమణ, జడ్పీటీసీ మైలవరం గోవిందరెడ్డి మండల నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ మండలంలోని అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లు, ఈఎపి పనుల గురించి, వెల్దుర్తి గ్రామానికి వెళ్లే దారిలో నూతనంగా కాజ్ వే నిర్మాణం మరియు మేడాపురం నుండి ధర్మవరం రోడ్డులో నిర్మిస్తున్న అండర్ రైల్వే బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను తీర్చాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఈడిగ రమణ, మనేరు నరసింహులు మరియు రామాంజినేయులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: డివిజన్లోని అన్ని మండల కేంద్రాలలో 30-10-2022 ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుకు ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నామని, త్వరలో జరుగునున్న రాయలసీమ ఉపాధ్యాయ ,పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన వారు ఓటర్ నమోదుకు ఆదివారం డివిజన్ పరిధిలోని అన్ని తహసిల్దార్ వారి కార్యాలయం మరియు యం.పి.డి.ఓ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ కలెక్టర్ ఓటర్ నమోదు అధికారి కె.కార్తీకేయ శనివారం ప్రకటన ద్వారాతెలిపారు. పట్టు భద్రుల ఓటర్ నమోదుకు 18ఫారం ఉపాధ్యాయ ఓటర్ నమోదుకు19 ఫారం నుపూర్తి చేసి ఆయా మండలాల్లో మండల పరిషత్, తహసీల్దార్ కార్యాల యంలో అందుబాటులో ఉన్న అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పట్టుభ ద్రులు సద్వినియం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-కొత్తచెరువు: విధి నిర్వహణలో పోలీసులు అమరులైన వారి త్యాగాలు మరువలేనివని ఎస్సై లింగన్న తెలిపారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8, 9, 10 వ తరగతి తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు నిర్వహించే విధుల గురించి వాటి యొక్క విశిష్టత గురించి వారికి వివరించారు. విధి నిర్వహణలో ప్రాణాలకు కూడా తెగించి విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలను కాపాడడానికి వీరి పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. దేశ రక్షణలో పోలీసులు పాత్ర మరవలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చిన్న కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మరియు పోలీసులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నరసేగౌడ్‌కు సన్మానం

విశాలాంధ్ర - అగళి : హిందూపురం నియోజకవర్గం పరిశీలకులుగా మాజీ మంత్రి హెచ్ బి నర్సెగౌడ్ ను అధిష్టానవర్గం నియమించడంతో మండల నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి నరసిగౌడ్ స్వగ్రామమైన రోళ్ల మండలం హనుమంతనపల్లి లోని అయన స్వగృహం లో మండల అధ్యక్షులు రేణుక కామరాజు , మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంతరాజు, సర్పంచులు కృష్ణప్ప, రామకృష్ణప్ప, ముద్దరాజు, రంగప్ప, బసవరాజు, దేవరాజు, మహాలింగప్ప, డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: హిందూపురం నియోజకవర్గం పార్టీ పరిశీలకులుగా మాజీ మంత్రి హెచ్.బి నరసేగౌడ్ ను అధిష్టానవర్గం నియమించడంతో మండలంలో వైకాపా నాయకులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి నరసేగౌడ్ స్వగ్రామం మండల పరిధిలోని హనుమంతనపల్లిలోని అయన స్వగృహం లో కలిసి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వైస్ ఎంపీపీ నాగరాజు, విజయరంగగౌడ్ వైస్ సర్పంచ్ ఎల్ కె పల్లి రాజు, బ్యాడిగెరే లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నియోజకవర్గ స్థాయి పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి పోటీలు రెండవ రోజు అత్యంత వైభవంగా పాఠశాల హెచ్ఎం శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శైలజ మాట్లాడుతూ జిల్లా డీఈఓ ఆదేశాల మేరకు ధర్మవరంలో రెండు రోజులు పాటు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు, శనివారంతో ఈ క్రీడలు పూర్తి అయ్యాయని, తదుపరి ఎంపిక కాబడిన విద్యార్థులందరికీ కూడా అనంతపురంలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండవ రోజు నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు అందరికీ కూడా పరుగు పందాలు 100 మీటర్లు 200, 800, 1500,3000 మీటర్లు, తదుపరి షాట్ పుట్, డిస్క్ త్రో, జావిలిన్, హై జంప్, లాంగ్ జంప్ ల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన అన్ని విభాగాల క్రీడాకారుల విద్యార్థులందరినీ కూడా ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం. శైలజ, ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథరావు, నాగేంద్ర, నవీన్, నారాయణస్వామి, హరి అభినందించారు.